01ATP01_01ATP01.qxd 01-04-2026 PM 11:14 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 02 ఏప్రిల్ 2026 పేజీలు : 04

రాయలసీమ అగ్రికల్చర్ హబ్‌గా మారనుంది

- సీఎం సహకారంతో కరువు జిల్లాను అగ్ర పథాన నిలుపుదాం - సమన్వయంతో అభివృద్ధి సాధిద్దాం - మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్, సవితలు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్, సవితలు

శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 01, ప్రభాతవార్త ప్రతినిధి

త్వరలోనే రాయలసీమ రాష్ట్రంలో ఒక అగ్రి కల్చర్ హబ్ గా మారనుందని శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానే సత్యప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లో బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రులు సవితమ్మ, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్.రాజు, కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, ఇతర డైరెక్టర్లు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమావేశాన్ని ప్రారంభించి వ్యవసాయం , ఉద్యానవనం, పశుసంవర్ధకం , విద్యా, వైద్యం, జిల్లాలో చేపట్టిన పలు రహదారుల నిర్మాణం జిల్లాలోని హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టు వివరాలు తదితర అంశాలను సమావేశానికి హాజరైన మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. సీఎం సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. సీఎం చెబుతున్నట్లుగా రైతులందరికీ డ్రోన్ సాంకేతికతను అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సత్యసాయి జిల్లాకు తగినంత నిధులు కేటాయించబడ్డాయని జిల్లాలో ఉన్న చేనేత కార్మికులకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు ఎక్కువగా ఉండడం వల్ల సి ఎస్ ఆర్ నిధులు జిల్లా అభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించి హెచ్ఎంఎస్ఎస్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతంగానికి నీరు అందించాలని జిల్లాలోని ప్రతి చెరువును నీటితో నింపాలన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ, జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ రైతాంగానికి ప్రభుత్వం ద్వారా అందించే డ్రోన్ సాంకేతికతపై మరింత అవగాహన కల్పించాలని, జిల్లాలో ఎక్కువగా పండిస్తున్న మల్బరీ పంటపై దృష్టి సారించాలని, మామిడి పంటకు సంబంధించి ఫ్రూట్ కవర్లపై అవగాహన పెంచి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నారు. కదిరి మడకశిర పుట్టపర్తి ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ మరియు అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

టిబి డ్యాం కొత్తగేట్లు ఏర్పాటు పనులు వేగవంతం

- ఏపి ప్రభుత్వం తన వాటా కింద 20 కోట్లు విడుదల - దాదాపు 75 కోట్లతో 32 గేట్లు ఏర్పాటుకు ప్రయత్నాలు

- ఇప్పటికే 18 గేట్లు బిగింపు ప్రక్రియ వేగవంతం - వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి డ్యాంలో పూర్తిగా నీటి నిల్వకు సన్నాహాలు

టిబి డ్యాం గేట్ల ఏర్పాటు పనులు చేస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటక రాష్ట్రం హోసపేట వద్ద ఉన్న తుంగభద్ర జలాశయానికి సంబంధించి కొన్ని గేట్లు దెబ్బతిని నీరు వృతా అయిన నేపథ్యంలో కర్ణాటక, ఆంధ్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవడంతో టిబి డ్యాంకు కొత్తగేట్లు అమర్చే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన గేట్లు దెబ్బతిన్నాయని నిపుణులు సూచించడంతో తుంగభద్ర జలాశయానికి ఉన్న 33 గేట్లలో గత ఏడాది ఒక గేటును పకడ్బందీగా కొత్తది అమర్చి సక్సెస్ చేశారు. ఈ నేపథ్యంలో 32 కొత్త గేట్లను తయారీ, బిగింపుకు తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆంధ్ర, కర్ణాటక సహకారంతో తుంగభద్ర బోర్డు దాదాపు 75 కోట్ల రూపాయల అంచనాలతో గేట్ల పనులను చేపట్టింది. ఈ మొత్తంలో 32 గేట్ల తయారీ, బిగింపునకు దాదాపు 35 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలుస్తోంది. మిగిలిన నిధులు సివిల్ పనులు, ఇతర సాంకేతిక అవస రాలకు ఉపయోగిస్తున్నారు. తుంగ భద్ర జలాశయం కింద వివిధ పనులు చేపట్టేందుకు అంతరాష్ట్ర ఒప్పందం ప్రకారం ఖర్చులో ఆంధ్ర ప్రదేశ్ 45 శాతం వాటాను, కర్ణాటక 55 శాతం వాటాను బరిస్తున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ వాటా కింద 20 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినట్లు సమాచారం. ఇదే సమయంలో ఆంధ్ర, కర్ణాటక ప్రతిష్టాత్మకంగా భావించి తుంగభద్ర జలాశయం గేట్ల నిర్మాణాలను చేపట్టింది. ఇందుకు సంబంధించిన పనులను అహ్మదాబాద్‌కు చెందిన మెటల్స్ హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్టు లిమిటెడ్

మిగతా 2లో...

శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత ఒక మైలురాయి..!

-కూటమికి వేసిన ఒక్క ఓటు రాష్ట్రానికి వందల లాభాలు, ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందిస్తోంది

-ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పార్లమెంటులో చట్టబద్ధత లభిస్తుండటం గర్వపడే తరుణం

-అధికారంలో ఉన్న సమయంలో రాజధానితో జగన్మోహన్‌రెడ్డి మూడు ముక్కలాట ఆడారు

-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

-లత్తవరం గ్రామంలో లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి

లత్తవరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తుండటం అనేది ఒక మైలురాయి అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో బుధవారం మంత్రి లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కూటమికి వేసిన ఒక్క ఓటువల్ల రాష్ట్రానికి వందల లాభాలు చేకూరాయని ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తోందని అనడానికి అమరావతి రాజధాని మరో మైలురాయిగా నిలుస్తోందన్నారు. వేసిన ఒక్క ఓటు అమరావతికి వేల కోట్ల సహాయాన్ని కేంద్రం అందించిందని, ఒక్క ఓటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిందని, ఒక్క ఓటు విశాఖ ఉక్కు కాపాడిందని, ఒక్క ఓటు రైల్వే లైన్లకు 70వేల కోట్ల పెట్టుబడి ఇచ్చిందని, 70వేల కోట్లతో మరో జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించిందని, గూగుల్ ప్రాజెక్టులు రావడానికి, ప్రజలు వేసిన ఒక్క ఓటుకి కూటమి ప్రభుత్వం న్యాయం చేసే దిశగా ముందుకు సాగుతోందన్నారు. మరో మైలురాయి అమరావతిని చట్టబద్ధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా కేంద్రంలో, పార్లమెంటులో చట్టం రూపంలో తీసుకువస్తుండటం అనేది ప్రజలు వేసిన ఓటుకి మరో ముందడుగు, మరొక నమ్మకాన్ని కలిగించే దిశగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంగా అందరూ గుర్తించాలని కోరారు. మూడు రాజధానుల పేరుతో ప్రజల జీవితాలతో మూడు ముక్కలాడిన జగన్మోహన్‌రెడ్డి ఒకవైపు అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే అభివృద్ధి మీద దృష్టి పెట్టి శాశ్వతంగా ఉండేలా అమరావతి అంటే అది ఒక రాజధాని కాదని, రాష్ట్రంలో చదువుకొంటున్న ప్రతి యువకుడికి ఒక ఉద్యోగ, ఉపాధి కల్పించే అవకాశం అని, ప్రతి ఒక్కరికి ఆదాయాన్ని ఉత్పత్తి చేసేటువంటి స్థానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షిస్తున్నారన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు పార్లమెంటులో అమరావతి రాజధాని అని చట్టం జరగబోతున్నందుకు ప్రతి ఆంధ్రుడు గర్వపడాలన్నారు. దానికి కృషి చేసినటు వంటి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌ను ప్రతి ఆంధ్రుడు రుణపడి ఉండాలన్నారు. మరొకసారి మోసపోకుండా ఉండేందుకు చట్టం రూపంలో తీసుకురావడం జరుగుతోందని తెలిపారు. 9 సార్లు మాట మార్చినటువంటి ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 30వేల ఎకరాలుండాలని, రాష్ట్రానికి నడిబొడ్డులో ఉండాలని, ఇది గ్రోత్ ఇంజన్ ఇన్‌కమ్ జనరేట్ చేసే స్థాయి ఉండాలన్నారని అయితే రాజధాని అమరావతికి నడిబొడ్డులో పెడితే మాత్ర ం కుదరదు 3 రాజధానులు పెట్టండంటారని నాలుక మడతేయడం ఆయనకు వచ్చినట్లుగా బహుష ఎదరికీ రావని మనసులో విషయం పెట్టుకొని బయటకు మాత్రం మేము కాదని చెబితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. పార్లమెంటులో

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

మిగతా 2లో...

కార్యకర్తల సంక్షేమమే తెదేపా లక్ష్యం

- జిల్లాను కంచుకోటగా చేయాలి - యువ నాయకత్వంతో పార్టీ మరింత బలోపేతం ..

- నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి అనగాని సత్యప్రసాద్

తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 01, ప్రభాతవార్త ప్రతినిధి

ఎల్లవేళలా కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి పదవి అనగాని సత్యప్రసాద్ ఉద్ఘాటించారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బుధవారం జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్ కి వెళ్లే దారిలో, వై జంక్షన్ సమీపంలోని పార్టీ కార్యాలయం తొలుత జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. తదనంతరం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా మంత్రి సవితమ్మ, జిల్లా ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు కార్యాలయ గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి తరలి రావడంతో సందడి నెలకొంది. పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.రాజును ఇన్చార్జి మంత్రి అనగాని,

మిగతా 2లో...

కార్పోరేషన్లలో డివిజన్ల సంఖ్యలు పెంచుతూ ఉత్తర్వులు

- అనంతపురం కార్పోరేషన్లలో 50 నుంచి 62కు పెంపు - వచ్చే ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని డివిజన్ల పెంపు

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో 13 కార్పోరేషన్లలో డివిజన్ల సంఖ్యను పెంచుతూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనరేట్ డైరెక్టరేట్ ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చే శాసనసభ, లోక్ సభ ఎన్నికల నాటికి నియోజకవర్గాల పున:విభజన జరపాలని, ఆ మేరకు అసెంబ్లీ సీట్లు, లోక్ సభ సీట్లను 50 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంతో రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల మార్పులు, చేర్పులపై చర్చ బలంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో కార్పోరేషన్లలో కూడా డివిజన్ల సంఖ్యను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రాజకీయ వర్గాల్లో ఏఏ డివిజన్ ఎంత వరకు వస్తుందో అన్నది, ఎవరు పోటీ చేస్తారన్నది ప్రజల్లో చర్చ సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రకారం రాష్ట్రంలోని ఆయా కార్పోరేషన్లలో ఇప్పుడున్న డివిజన్లు, పెంచిన డివిజన్ల సంఖ్య వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం కార్పోరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 62కు పెంచారు. కర్నూలు కార్పోరేషన్‌లో ఇప్పటి వరకు 52 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 68కి చేశారు. తిరుపతి కార్పోరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 66కు పెంచారు. కడప కార్పోరేషన్‌లో ఇప్పుడు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 66కు పెంచారు. చిత్తూరు కార్పోరేషన్‌లో ఇప్పుడు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 60కు పెంచారు. నెల్లూరు కార్పోరేషన్‌లో ఇప్పుడు 54 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 72కు పెంచారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ (జివిఎంసి) ఇప్పుడు 98 డివిజన్‌లు ఉంటే ఆ సంఖ్యను 120కి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విజయవాడ కార్పొరేషన్‌లో ఇప్పుడు 64 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 86కుపెంచారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పుడు 57 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 76కు పెంచారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పుడు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 62కు పెంచారు. ఒంగోళు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే ప్రస్తుతం 62కు పెంచారు. విజయనగరంమున్సి పల్‌కార్పొ రేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే 62కు పెంచారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 50 డివిజన్లు ఉంటే ఆ సంఖ్యను 60కి పెంచారు. ఈ విధంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల సంఖ్యను పెంచడంతో ఏ డివిజన్ ఎంత వరకు వస్తుంది, ఏ డివిజన్‌లో ఎన్నిఓట్లు ఉంటాయి, ఆయా కొత్త డివిజన్లకు సరిహద్దులు ఏంటి, ఆ కొత్త డివిజన్‌లో ఏఏ కాలనీలు వస్తాయి అన్నది ఎటు చూసినా చర్చ జరుగుతోంది.

నగరవాసులకు శుభవార్త

- నెలాఖరు వరకు వడ్డీ మాఫీతో పన్ను చెల్లించవచ్చు

- కమిషనర్ ఎం.జస్వంతరావు

అనంతపురం ఏప్రిల్ 01 ప్రభాతవార్త



పన్ను బకాయిలు వున్న వారు పన్ను చెల్లించడానికి ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు 50శాతం వడ్డీ మాఫీతో మరోసారి అవకాశం కల్పిస్తూ జిఓ జారీ చేసింది. గత నెల 16న జిఓ నంబరు 58 ప్రకారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా 50శాతం వడ్డీ మాఫీ చేస్తూ ఇంటిపన్ను బకాయిదారులకు ప్రభుత్వం వెసులు బాటు కల్పించిన విషయం తెలిసిందే. అయితే కేవలం 15 రోజులు గడువు ఇవ్వడం వల్ల పెండింగ్ బకాయిదారులు పన్ను చెల్లించడానిక ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి తక్కువ వ్యవధి వుందన్న భావన సర్వత్రా వ్యక్తం అవడం వల్ల చాలా మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదని మరో నెల రోజులు అంటే ఈ నెలాఖరు వరకు వడ్డీ మాఫీతో చెల్లించడానికి అవకాశం కల్పించింది.

వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోండి

- కమిషనర్ ఎం.జస్వంతరావు

రాష్ట్ర ప్రభుత్వం 50శాతం వడ్డీ మాఫీతో ఆస్తి పన్ను చెల్లించడానికి ఈ నెలాఖరు వరకు అవకాశం కల్పించందని గతంలో ఎపుడూ ఇలా ప్రభుత్వాలు అవకాశం ఇవ్వలేదని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు పనిచేసిన కార్యాలయంలోని కౌంటర్లతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లు పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఏప్రిల్ ఫూల్ పాలన ముగిసింది..!

సంక్షేమ పాలన మొదలైంది...!

- రైతు,విద్యార్థి,పేదలకు అండగా ఎన్డీఏ పాలన...!

- చేనేతకు వెలుగులు నింపిన ఉచిత విద్యుత్ పథకం

- పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రిసత్యకుమార్

ధర్మవరంలో పింఛన్లను పంపిణీచేస్తున్న మంత్రిసత్యకుమార్ యాదవ్

ధర్మవరం, ఏప్రిల్1,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏప్రిల్ పాలన ముగిసిందని, సంక్షేమ పాలన మొదలైందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు.కూటమిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్యాదవ్ బుధవారం పాల్గొన్నారు. పట్టణంలోని 5, 30,31వ వారులలో ఇంటింటికి మంత్రి వెళ్లి పింఛన్

మిగతా 2లో...

గ్యాస్ కొరత...చిరు వ్యాపారులకు వాత

- సిలిండర్ల కోసం ఏజెన్సీల ఎదుట వినియోగదారులు బారులు తీరుతున్న వైనం

- కమర్షియల్ సిలిండర్‌లు దొరక్క పోవడంతో ఆరుబయట కట్టెల పొయ్యిలలో వంటలు

- చిరు వ్యాపారుల ఉపాధికి భారీ గండి..

సిలిండర్ కోసం బారులు దిరిన వినియోగదారులు

రొళ్ల ఏప్రిల్1(ప్రభాతవార్త):

రొళ్ల మండల వ్యాప్తంగా గ్యాస్ కొరత నేపథ్యంలో హోటల్ రంగం పూర్తిగా పడకేసే పరిస్థితులు నెలకొన్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా చమురు రవాణాలో అవాంతరాలు ఎదరవుతున్న విషయం విదితమే.15 రోజులు గ్యాస్ సరఫరాలో అంతరాయాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమయానికి లభించకపోవడంతో మున్ముందు దొరుకుతుందో లేదో అనే భయం వినియోగదారులను వెంటాడుతోంది.దీంతో సిలిండర్ల కోసం ఇటు ప్రజలు అటు హోటళ్ల వ్యాపారులు మండలంలో ఏజెన్సీల ఎదుట బారులు తీరుతున్నారు.నెల రోజుల క్రితం వరకూ బుక్ చేసిన ఒకటి లేక రెండ్రోజుల వ్యవధిలోనే సిలిండర్ డోర్ డెలివరీ చేసేవారు ఇపుడు పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. ఇటీవల గ్యాస్ బుక్ చేసి 10 రోజులైనా ఇంటికి చేరక పోవటంతో వంటింట్లో గందరగోళం నెలకొంటోంది.ప్రస్తుతం కొన్ని హోటళ్లకు తాత్కాలిక సెలవు ప్రకటించగా మరి కొన్ని కట్టెల పొయ్యిలపై వంట చేస్తూ నిర్వహణ కొనసాగిస్తున్నారు. పెళ్లిళ్లు,ఇతర శుభకార్యాల నేపథ్యంలో ఆర్డర్లు వచ్చినా కట్టెల పొయ్యిపైనే వంట చేయగలమని, కట్టెలు కొనుగోలు చేసి ఇస్తే వంట చేసి ఇవ్వగలమంటున్నారు .స్ట్రీట్ ఫుడ్ వ్యాపారాలు మూత చిరు వ్యాపారులు తమ హోటళ్లను మూసి వేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎక్కువరోజులు మూసి ఉంచలేని పరిస్థితి. దీంతో కట్టెల పొయ్యినే ఆశ్రయిస్తున్నారు. కమర్షియల్ సిలిండర్లు కూడా దొరక్కపోవడంతో ఆరుబయట కట్టెల పొయ్యిలు పెట్టి వంటలు చేస్తున్నాయి. గ్యాస్ లేకపోవడంతో వ్యాపారాలను మూసేస్తున్నారు. తోపుడు బండ్లపై బజ్జీలు,నూడుల్స్, ఫ్రైడ్రైస్,టిఫిన్స్ వంటివి చేసుకుంటూ జీవనం సాగించే చిరు వ్యాపారుల ఉపాధికి గండి పడింది.ముఖ్యంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో కొందరు వ్యాపారులు గృహ అవసరాల సిలిండర్లను ఉపయోగిస్తున్నారు. వ్యాపారం జరిగితేనే గానీ, ఆర్థిక లావాదేవీలు, డైలీ చీటీలు కట్టలేమని చిరు వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు.10రోజులు దాటినా నో డెలివరీ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీలు గతంలో బుక్ చేసిన నిబంధనలను కఠినతరం చేశాయి.ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు రాయితీ గ్యాస్ బుక్ చేసుకుంటున్న ప్రజలు కొత్త నిబంధనతో ఆన్లైన్ నంబర్లకు ఫోన్లు చేస్తూనే ఉన్నారు. అధికారులు గ్యాస్ కొరత లేదని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థా యిలో భిన్నంగా కనిపిస్తుంది.

కట్టెల పొయ్యిల పై వంట చేస్తున్న దృశ్యం

అమరావతికి ఇక చట్టబద్ధ రక్షణ

ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం ఏప్రిల్04 ప్రభాతవార్త

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ

"అమరావతి ఇక నుండి ఆంధ్రుల గౌరవాన్ని పెంచే అద్భుత రాజధానిగా మారబోతోందని" ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గంలోని స్వగృహంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పార్లమెంట్‌లో ఈ బిల్లు బుధవారం ఆమోదం పొందడం ద్వారా ఏపీకి అమరావతి ఒకటే ఏకైక రాజధాని అని స్పష్టమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం2014 ప్రకారం ఆంధ్రులకు దక్కాల్సిన హక్కులను పార్లమెంట్ వేదికగా పునరుద్ఘాటించడం శుభపరిణామన్నారు. గత ఐదేళ్ల అంధకారం తొలగిపోయి, నవ్యాంధ్ర నిర్మాణానికి మళ్లీ పునాది పడిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదల, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారం, యువ నేత లోకేష్ బాబు వేగం, మేధస్సుతో అమరావతి నగరం అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతుందన్నారు. తమ హయాంలో అత్యంత అద్భుతమైన, సుందరమైన నగరం రూపుదిద్దుకోబోతుండటం జీవితాంతం గుర్తుండిపోయే ఓ మధురానుభూతి అని, ఒక మైలురాయిగా శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి లోక్‌సభ ఆమోద ముద్ర వేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. పారిశ్రామిక, విద్యా, వైద్య, ఇతరత్రా అనేక రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిదారులు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. అమరావతి నగర నిర్మాణం తమ నాయకుడు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జరుగుతుండటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విశ్వ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆంధ్రుడు గర్వపడే మధురక్షణమన్నారు. ఇలాంటి ఆనంద సమయంలో కూడా ఒక విషషక్షం వైసీపీ లోక్‌సభలో తన సభ్యులచే వాకౌట్ చేయించడం అత్యంత దుర్మార్గం,

మిగతా 2లో...

వైభవంగా సీతారాముల కళ్యాణం

హాజరైన భక్త జనం

కళ్యాణం దృశ్యం

హిందూపురం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మర్యాద పురుషోత్తనుడు సీతారాముల కళ్యాణం పట్టణంలోని దండు రోడ్డులో వెలసిన ఏకశిలా హనుమాన్ ఆలయ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం కన్నుల పండుగగా జరిగింది. 50 జంటలు ప్రత్యేకంగా సంకల్పం తీసుకొని పూజలో పాల్గొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో ఆనాడు జరిగిన సీతారాముల కల్యాణాన్ని కళ్ళకు కట్టినట్టు పురోహితులు సునీల్ స్వామి చక్కగా వివరించారు. అదే రీతిన కళ్యాణం ఇప్పుడు జరుగుతోందని వర్ణించారు. రాత్రి 10 గంటల వరకు కార్యక్రమం కొనసాగింది. తదుపరి భక్తులకు పెళ్లి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు నారాయణస్వామి, చౌడేశ్, ప్రభాకర్, వెంకటేష్, గంగప్ప, ఇతర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజధాని అమరావతికి పార్లమెంట్ ఆమోదం
హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఆంధ్రుల ఎన్నో సంవత్సరాల కల అయిన రాజధాని అమరావతికి పార్లమెంట్‌లో చట్టబద్ధ ఆమోదం లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే అమిలినేని తెలిపారు. అమరావతి రాజధాని కల కేవలం కలగానే మిగిలిపోకుండా చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. దాదాపు ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రాజధానికి నేడు చట్టబద్ధత లభించడం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకమైన రోజుగా నిలిచిందన్నారు. అమరావతికి వ్యతిరేకంగా వైసీపీ నాయకులు, పార్లమెంట్ సభ్యులు సభనుంచి వాకౌట్ చేయడం వారి వైఖరిని స్పష్టంగా చూపిస్తోందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తును బలోపేతం చేసే బాధ్యతను తీసుకున్నారని తెలిపారు. ఈ సంతోషకరమైన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజలు సంక్రాంతి, ఉగాది, రంజాన్ పండుగల లాగా ఉత్సాహంగా ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అమరావతికి చట్టబద్ధ హోదా కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పేదల పక్షపాతి కూటమి ప్రభుత్వం
- మండల కన్వీనర్ శ్రీరాములు
- అవ్వాతాతల ఆశీస్సులు కూటమి ప్రభుత్వ పాలనపై సర్వత్రా హర్షం

సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 01 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో పింఛన్ల కోసం వృద్ధులు వితంతువులు పడ్డ ఇబ్బందులను గుర్తు చేస్తూ నేడు గౌరవప్రదంగా వారి ఇంటి వద్దకే వచ్చి పెంచిన పింఛన్ మొత్తాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి విజన్ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నిరంతర పర్యవేక్షణలో నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతోంది అని ఆయన స్పష్టం చేశారు. పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కేవలం మాటలు చెప్పడం కాదు చేతల్లో అభివృద్ధిని చూపిస్తున్నామన్నారు. పెంచిన పింఛన్ నగదును అందుకున్న వృద్ధులు దివ్యాంగులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్టాలను గుర్తించి అండగా నిలుస్తున్న నాయకత్వం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కుటుంబ కార్యక్రమాలను రాజకీయాలు చేయొద్దండి

గుమ్మఘట్ట ఏప్రిల్ 01 ప్రభాత వార్త

వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు టీజేఆర్ సుధాకర్ బాబు తల్లి, కీర్తిశేషురాలు అన్నమ్మ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న కుటుంబ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పోలీసులను పంపించి అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన, అమానుషమైన చర్యగా మేము తీవ్రంగా ఖండిస్తున్నామని బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా బిటిపి గోవిందు వైస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ ఇది ఒక రాజకీయ కార్యక్రమం కాదు.. ఇది ఒక కుమారుడు తన కన్న తల్లికి నివాళులు అర్పించే వ్యక్తిగత, పవిత్రమైన కుటుంబ కార్యక్రమం. అలాంటి సందర్భంలో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకుని ఇబ్బందులు కలిగించడం ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే చర్య. ప్రజల సమస్యలపై నిత్యం గొంతు వినిపిస్తున్న టిజెఆర్ సుధాకర్ బాబు పై ఉన్న అసహనంతో, వారి కుటుంబ కార్యక్రమాలపైనా ఈ విధంగా వ్యవహరించడం ఈ కూటమి ప్రభుత్వ దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనం. ఈ రాష్ట్రంలో ఒక మాజీ ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే.. ఒక సామాన్య దళితుడికి రక్షణ ఉందా అనే ప్రశ్న ఈరోజు ప్రతి ఒక్కరి మనసులో మెదులుతోంది. వెంటనే ఈ చర్యలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. లేకపోతే ప్రజాస్వామ్యపరంగా, చట్టబద్ధంగా మేము పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ఈ వేదిక ద్వారా హెచ్చరిస్తున్నామని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బిటిపి గోవిందు తెలిపారు.

10వ తేది వరకు కెజిబివిలో దరఖాస్తులకు గడువు పొడిగింపు

రామగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రామగిరి కెజిబివిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ఈ నెల 10వ తేది వరకు పెంచినట్టు ఎస్ఓ సౌమ్యలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరాల కోసం 7,8,9,10 ఇంటర్‌ద్వితీయసంవత్సరాల సీట్లకోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఉన్నతాధికారులు గడువు పొడిగించినట్టు ఆమె ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

అమరావతికి ఇక చట్టబద్ధ రక్షణ ప్రభుత్వ విప్ కాలవ

మొదటిపేజీ తరువాయి.... దురదృష్టకరమని ఆవేదన చెందారు. జగన్మోహన్ రెడ్డి చేసిన ఒక చారిత్రాత్మక తప్పుగా దీనిని చెప్పవచ్చన్నారు. ఒకవైపు అమరావతికి తాము వ్యతిరేకం కాదని చెబుతూనే... మరోవైపు తన పార్టీ సభ్యులచే వాకౌట్ చేయించడం జగన్ పార్టీ రెండు నాలుకల ధోరణికి నిదర్శనమన్నారు. రాజకీయాల్లో ఇలాంటి అవకాశవాద ధోరణి ఎంతో కాలం సాగదని, అందుకే 151 స్థానాలున్న ఆ పార్టీ గత ఎన్నికల్లో 11కు పడిపోయిందన్నారు. ఇంత జరిగినా ఇంకా పశ్చాత్తాపం కనిపించకపోవడం అతని మానసిక దుస్థితిని తెలియజేస్తోందన్నారు. అమరావతి నగర నిర్మాణానికి 2014లో ప్రధాని నరేంద్ర మోడీ పనులు ప్రారంభించగా 2019 వరకు శరవేగంగా జరిగాయన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాక్షస దండు అమరావతిపై కక్షగట్టి పనులన్నీ ఆపివేసి ఆంధ్రుల గౌరవాన్ని దెబ్బతీసే పని చేసిందని ధ్వజమెత్తారు. 2024లో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పనులు పునఃప్రారంభమై వేగం పుంజుకున్నాయన్నారు. ఇప్పటికే సుమారు రూ. 50వేల కోట్ల విలువైన పనులతో అమరావతి శరవేగంగా పరుగులు పెడుతోందన్నారు. ఉపాధి, ఉద్యోగాలకు కేంద్రంగా, రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే ప్రాజెక్టుగా అమరావతి వెలగబోతోందన్నారు. ఎవరూ చూడని అద్భుత, ఆధునిక నగరం సాకారం కాబోతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ కేంద్రం చట్ట సవరణ చేయడం పట్ల కూటమి సభ్యులందరం చాలా గర్వపడుతున్నామన్నారు. కేంద్రం చేసిన చట్టసవరణతో రాజధానికి ఒక రక్షణ గోడ లభించినట్లు అయిందన్నారు. భవిష్యత్తులో ఎవరు ఎన్ని రకాలుగా మాట్లాడుకున్నా... రాజధాని జోలికి మాత్రం వెళ్లలేరని ఆయన స్పష్టం చేశారు.

కార్యకర్తల సంక్షేమమే తెదేపా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి.... జిల్లా మంత్రి సవిత, జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు శాలువా కప్పి, పూలదండలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో తెలుగుదేశంపార్టీని బలోపేతం చేసే దిశగా కార్యాలయంలో పనులు జరుగుతాయని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ కార్యాలయం నిత్యం అందుబాటులో ఉంటుందని, కార్యకర్తల సంక్షేమం కోసం కార్యాలయం తలుపులు 24గంటలు తెరిచే ఉంటాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాను తెలుగుదేశంపార్టీకి కంచు కోటలా చేయడమే లక్ష్యంగా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.రాజు కష్టపడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ దేశంలో కార్యకర్తలు నడిపే ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అనీ, ఇలాంటి పార్టీకి ఈ జిల్లాలో ఎం.ఎస్.రాజు లాంటి యువనాయకులు అధ్య క్షులుగా పనిచేయడం పార్టీలో నూతన ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. పార్టీలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నాయకత్వం నిత్యం అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, మజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

ఏప్రిల్ ఫూల్ పాలన ముగిసింది...! సంక్షేమ పాలన మొదలైంది...!

చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ధృవపత్రాలను అందజేస్తున్న మంత్రిసత్యకుమార్ యాదవ్

మొదటిపేజీ తరువాయి.... లబ్దిదారులకు పించన్లను అందజేశారు. లబ్దిదారుల యోగక్షేమాలను అడిగితెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... ప్రతినెల 1వతేదీ ఇప్పుడు గ్రామాల్లోకానీ, పట్టణాల్లో కానీ పేదలందరికి పండుగ వాతావరణంగా మారిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి వద్దకే సచివాలయ సిబ్బంది ద్వారా పించన్లను అందించడంజరుగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రూ.3వేలనుంచి రూ.4 వేలకు పెంచడంజరిగిం దన్నారు. 22నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.60,437 కోట్లను పింఛన్ రూపంలో పేదలకు అందించగా ఈ ఏప్రిల్నెలలోనే రాష్ట్రంలో 62.60లక్షల మందికి రూ.2,724 కోట్లపిం ఛన్లను విడుదల చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంపై మంత్రి విమర్శలు చేస్తూ వైసీపీ పాలనలో 1వతేదీకి ఉద్యోగులకు జీతాలు కూడా సమయానికి కానీ ఇవ్వలేని పరిస్థితి ఉండేదన్నారు. అలాగే స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా పేదరిక నిర్మూలన లక్ష్యంతో అమలు చేస్తున్న పీ4 ప్రాజెక్టు ద్వారా పేద కుటుంబాలను గుర్తించి ఆర్థికంగా బలపడేలా మార్గదర్శకులు దత్తత తీసుకునే విదంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అదేవిధం గా ఎన్నికల సమయంలో చేనేతరంగానికి ప్రాధాన్యత ఇస్తూ ఏప్రిల్ 1వ తేదీనుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామని చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్లూమ్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. అనం తరం అర్హులైన చేనేత కార్మికులకు మంత్రి స్వయంగా ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డీఓ సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెం కటరమణయ్య, హ్యాండ్లూమ్ ఏడీఓ సుబ్బానాయుడు, టీపీఆర్ విజయబాస్కర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డిశ్రీనివాసులు, టీడీపీనాయకులు కేశగాళ్ల శ్రీనివాసులు, వంటరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాంపురం పంచాయతీలో టిడిపి నుంచి వైసీపీలోకి రెండు కుటుంబాల చేరిక
కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి

పెనుకొండ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాంపురం పంచాయతీ కొండపల్లి గ్రామానికి చెందిన పి. వెంకటరామిరెడ్డి, రామిరెడ్డి లు బుధవారం టిడిపి నుండి వైఎస్ఆర్సిపిలోకి చేరారు. పెనుకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాంపురం పంచాయతీ కొండంపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్తలు వెంకటరామిరెడ్డి,రామిరెడ్డి లకు శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ మేము గత 25 సంవత్సరముల నుండి ప్రతి ఎన్నికలలోను టిడిపి విజయానికి కృషి చేశామని తెలిపారు. నేటి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొండంపల్లి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చరణ్ రెడ్డి

టిబి డ్యాం కొత్తగేట్లు ఏర్పాటు పనులు వేగవంతం

టిబి డ్యాం

మొదటిపేజీ తరువాయి.... అనే సంస్థకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఆ సంస్థతోపాటు జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి మరికొన్ని సంస్థలు కూడా ఈ పనుల్లో నిమగ్నమైనట్లు సమాచారం. టిబి డ్యాంకు సంబంధించి 33 మొత్తం గేట్లలో 18కొత్తగేట్ల బిగింపు ప్రక్రియ సక్సెస్ కావడంతో ఇంజినీరింగ్ నిపుణులు, అధికారులు, సిబ్బందిలో ఉత్సాహం వచ్చింది. మిగిలిన గేట్లకు సంబంధించి పాత ఇనుమును తొలగించి కొత్తవాటిని అమర్చే వెల్డింగ్ పనులు కొనసాగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి టిబి డ్యాంలో నీటిని నిల్వలను పూర్తిగా ఉంచేందుకు వీలుగా కొత్తగేట్ల నిర్మాణంపైన ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల అధికారులతోపాటు తుంగభద్ర బోర్డు అధికారులు కూడా గట్టిగా శ్రమిస్తున్నారు. మే చివరిలోపల గేట్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు గడువు ఉన్నప్పటికీ ఏప్రిల్ నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి చేయాలని ఏపి మంత్రి పయ్యావులకేశవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి పయ్యావుల కేవశ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తదితర అధికారులు టిబి డ్యాంను సందర్శించి అక్కడ కొత్తగేట్లు ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. గతంలో తుంగభద్ర డ్యాంకు సంబంధించి 19వ గేటు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి నీరు వృధా అయినప్పుడు రైతులు ఎక్కువ ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు రైతులు నష్టపోయారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణ చొరవతో కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపడం ద్వారా ప్రస్తుతం టిబి డ్యాం కొత్తగేట్లు నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయని చెప్పవచ్చు.

భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలు..!
- ఆమిద్యాలలో వేరుశెనగ, మొక్కజొన్న, టమోటా పంటలకు నష్టం
- జల్లిపల్లిలో నేలకూలిన 5 ఎకరాల్లోని కోత దశలోవున్న అరటి తోట
- ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్న బాధిత రైతులు

నేలకూలిన అరటిచెట్లు

దెబ్బతిన్న వేరుశెనగ పంట

ఉరవకొండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం కురిసిన ఉరుములు, మెరుపులతో కూడిన అకాల భారీ వర్షానికి అనేక పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు. దాదాపు గంటపాటు ఏకధాటిగా భారీ వర్షం కురవడంతో ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో పంట తొలగించి పొలంలోనే కుప్పలుగా వేసిన వేరుశెనగ పంట తడిసిపోయి నష్టం వాటిల్లింది. అదేవిధంగా మొక్కజొన్న, టమోటా పంటల పూత, కాయలు రాలిపోవడంతో పదుల ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది. నియోజకవర్గంలోని కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో దేవేంద్ర అనే రైతుకు చెందిన 5 ఎకరాల్లోని అరటి తోట కూలిపోగా కోత దశలో ఉన్న అరటి కాయలు మొత్తం పాడైపోయాయి. అకాల వర్షాల కారణంగా ఐదు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపారు. ప్రభుత్వం పరిహారం అందించి తమను ఆదుకోవాలి అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు కోరుతున్నారు.

శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత ఒక మైలురాయి..!

ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి , గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

మొదటిపేజీ తరువాయి.... చట్టబద్ధతపై జరిగిన చర్చలో వైసీపీ వాకౌట్ చేయడంబట్టి చూస్తే జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి రాజధానిని కోరుకొంటున్నాడా లేక రాజధాని లేకుండా ప్రజలను నవ్వులపాలు చేయాలని కోరుకొంటున్నాడా అన్నది ప్రజలు గమనించాలన్నారు. వైసీపీ ఈ సమాజానికి హానికరమని వైసీపీ నెవర్ అగేన్ అనేది ప్రతి ఆంధ్రుడు గుర్తుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తూ ప్రజల బాగోగులు విచారించిన మంత్రి:

లత్తవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ లబ్దిదారులను ఆప్యాయంగా పలుకరించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. అంతకు ముందు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి గ్రామానికి చేరుకోగానే గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప, టీడీపీ సీనియర్ నాయకుడు మదమంచి శ్రీనివాసులు తదితరులు బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు.

ప్రాథమిక పాఠశాలలో మధ్యాన్న భోజనం తిన్న మంత్రి:

గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మంత్రి పయ్యావుల కేశవ్ విద్యార్థుల కోసం వండిన మధ్యాన్న భోజనం తిన్నారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన మంత్రి ఎలా చదువుకొంటున్నారు, చిక్కీ రోజూ ఇస్తున్నారా, మధ్యాన్న భోజనం ఎలా ఉంది అన్న అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించారు. రబీ పంట కాలంలో సాగు చేసిన వేరుశెనగ దిగుబడిని పరిశీలించి మహిళా రైతుతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప, మదమంచి శ్రీనివాసులు, ఏఎంసీ ఛైర్మెన్ నరశెటి విజయభాస్కర్, ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద్, పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి అఖిల, ఎంపీడీవో రవిప్రసాద్, తహశీల్దార్ భోగనగౌడ్, సీడీపీవో శ్రీదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సర్ఫీన్, ఏఈ ఐజయ్య, సైట్ ఇంజనీర్ దాక్షయని, పంచాయతీరాజ్ డీఈఈ అహమ్మద్, ఏఈ రవీంద్ర, ఎంఈవోలు ఈశ్వరప్ప, రమాదేవి, హౌసింగ్ ఏఈ అశ్వర్థనారాయణ, స్థానిక టీడీపీ నాయకులు గిరిధర్, గంగాధర్, మోహన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాన్న భోజనం తింటున్న మంత్రి

త్వరలో కొత్త పింఛన్లు. ఎమ్మెల్యే కాలవ

కనేకల్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

అర్హులైన వారికి త్వరలో కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారని కనేకల్లు మండలం పులిచర్లలో బుధవారం నిర్వహించిన సామూహిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ డబ్బు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీనే పేదల సేవ పేరుతో క్రమం తప్పకుండా పెన్షన్ అందిస్తోందన్నారు. ఒకవేళ ఒకటవ తేదీ సెలవు రోజు అయితే ముందు రోజే ఇస్తున్నామన్నారు. ఈ 22 నెలల కాలంలో సుమారు రూ.60 వేల కోట్లు పెన్షన్ రూపంలో అందజేయడం జరిగిందన్నారు. పెన్షన్ అందుకున్న వారిలో కనిపిస్తున్న సంతృప్తి చూసి చాలా ఆనందం వేస్తోందన్నారు. ఇంత మంచి కార్యక్రమం ద్వారా ఎలాంటి పని చేయలేని నిస్సహాయులు, కదలలేని స్థితిలో ఉన్నవారు, దివ్యాంగులు తమ సొంత మందులు, తిండి ఖర్చులు భరిస్తూ కుటుంబానికి కూడా కాస్త ఆసరాగా నిలుస్తున్నారన్నారు. లక్ష్మీ అని డిగ్రీ చదువుకున్న ఒక దివ్యాంగురాలు చంద్రబాబు అందిస్తున్న రూ.6వేల సాయంతో తన వ్యక్తిగత చదువుకు, ఇతర ఖర్చులకు సరిపోతుందని సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఆమె జీవితానికి ఈ డబ్బు ఒక భరోసానిస్తోందన్నారు . అలాగే పెద్దన్న అనే 98 ఏళ్ల వయోవృద్ధుడు రూ.నాలుగువేల పెన్షన్ తీసుకుంటున్నారన్నారు. ఈ వృద్ధాప్యంలో ఈ డబ్బు తనకు తినడానికి అలాగే మందులకు ఉపయోగపడుతుందని సంతృప్తి చెందారన్నారు. అనేక మంది ప్రభుత్వం ఇస్తున్న సామాజిక పెన్షన్ పై ఆధారపడి సంతోషంగా జీవితాన్ని కొనసాగిస్తున్నారన్నారు. పేదల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమ, అభిమానం ఈ రూపంలో వారికి భరోసానిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో విజయసింహారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమోళి మరియు మండల కన్వీనర్ వన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, సుదర్శన్, బసవరాజ్, ఆది, వెంకటేశులు, షేక్ ముజ్జు,రమేష్, మారుతీ, బెనికల్ రమేష్, హనుమాపురం సర్పంచ్ జయరాం చౌదరి, టౌన్ కన్వీనర్ అనిల్, మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలుషిత నీటితో కళావిహీనంగా చిత్రావతి
మురుగు నీటితో మృత్యువాత పడ్డ చేపలు
దుర్గంధం ధాటికి ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే

పుట్టపర్తి , ఏప్రిల్ 1, ప్రభాతవార్త

కలుషిత నీరు కారణంగా మరణించిన చేపలు దృశ్యం

భగవాన్ సత్యసాయి బాబా నడియాడిన చిత్రావతి పరివాహక ప్రాంతం మురుగునీటి కలుషిత కంపుతో కళావిహీనంగా తయారవుతుంది. ముఖ్యంగా పుట్టపర్తి పట్టణంలోని మురుగునీరు చిత్రావతి నదిలోకి డ్రైనేజీద్వారా కలవడంతో నదిలోని చేపలు టన్నులకొద్దీ మృత్యువాతపడ్డాయి. దాదాపు టన్నుల కొద్దీచేపలు మృతిచెందినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పట్టణంలోని మురుగు నీరు ప్రవహించే పైపులైను తెగిపోవడంతో మురుగునీరు చిత్రావతిలోకి చేరి నీరు అంతకలుషితం కావడంతో చేపలు మృత్యువాత పడ్డాయి. దీంతో వేల కొద్దీ చేపలు చనిపోయి ఉండడంతో దుర్గంధం ఘాటుకి ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో చుట్టుపక్కల ప్రజలు ముక్కులు మూసుకొని వెళ్లాల్సి వస్తోంది. ఇలాగే కొనసాగితే చుట్టు పక్కల ఉన్నవారికి వ్యాధులు ప్రభలే

ప్రమాదం లేకపోలేదు. ప్రధానంగా మురికి నీటి పైపు తెగిపోయి చిత్రావతి నదిలోకి మురుగునీరు కలుస్తుండడంతో చేపలు మృతి చెంది ఉంటాయని తెలుస్తోంది. తెగిపోయిన పైపు మరమ్మత్తుల కోసం అధికారులు 4 సార్లు టెండర్లకు పిలిచినప్పటికీ గుత్తేదారులు టెండర్ ప్రక్రియలో పాల్గొనలేదు. ఇందుకు ప్రధానకారణం మున్సిపల్‌అధికారులు గుత్తేదారులకుబిల్లులు చెల్లించడంలేదన్న వాదనలు ఉన్నాయి. గత స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా అన్న క్యాంటీన్ శకటము ఏర్పాటు చేశారు. సదరు శకటానికి జిల్లాలో ద్వితీయ బహుమతిని గెలుచుకున్నప్పటికీ, శకటం తయారుచేసిన గుత్తేదారులకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించడం లేదనీ వాపోతున్నారు. అంతేకాకుండా భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో దాదాపుగా రెండున్నరకోట్లరూపాయల పనులుగుత్తేదారులతో చేయించుకున్నప్పటికీ వాటికి సంబంధించిన బిల్లులు మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు చెల్లించ లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఏ పనికి కూడా బిల్లులు సక్రమంగా చెల్లించడం లేదన్న ఆరోపణలు సర్వత్ర వేత్తమవుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి పూర్తిగా కుంటుపడే ప్రమాదం ఉందనీ పలువురుఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనాఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు గుత్తేదారులతోపాటు, ప్రజలు కోరుతున్నారు.

రూరల్ పంచాయతీలో తాగునీటి సమస్య రానివ్వం : ఎమ్మెల్యే దగ్గుపాటి

నూతన వాటర్ ట్యాంక్ ను ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్01 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ పంచాయతీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన పంచాయతీ పరిధిలో రెండు నూతన వాటర్ ట్యాంకులను ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద రెండున్నర లక్షల లీటర్ల కెపాసిటీతో వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగింది. ఇందులో 16లక్షలు ఎంపీ నిధులు కాగా.. 24జీపీ లక్షలు నిధులు కలుపుకుని మొత్తం 40 లక్షలతో ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగింది. అలాగే రామకృష్ణ కాలనీలో ఒకటిన్నర లక్షల లీటర్ల సామర్థ్యంతో 15 ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో నిర్మాణం జరిగింది. ఈ రెండు ట్యాంకులను 80లక్షల రూపాయలతో నిర్మించారు. వీటిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయరాం నాయుడు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు ప్రాంతాలకు ఇక తాగునీటి సమస్యకు ఉండదని అన్నారు. మొత్తం రూరల్ పంచాయతీలో ఎక్కడా నీటి సమస్య లేకుండా చేస్తున్నట్లు చెప్పారు. 20 నెలల కాలంలోనే 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. రానున్న కాలంలో మరింత ఇక్కడ అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, పంచాయతీ అభివృద్ధి అధికారి రాఘవేంద్రరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపండి

అనంతపురం క్రైం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

హెడ్ కానిస్టేబుల్ దంపతులకు సన్మానిస్తున్న దృశ్యం

పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు. ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్న ఏఆర్ఎస్ఐ గంగన్న, అనంతపురం 2 టౌన్ హెడ్‌కానిస్టేబుల్ షాజాద్ బాషా, సీనియర్ అసిస్టెంట్ సుధారాణిలకు ఎస్పీ తన ఛేంబర్లో సన్మానం చేసి, వారి దీర్ఘకాల సేవలను కొనియాడారు. ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపన్నారు. తమ విధి నిర్వహణ కాలంలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో వీరి కృషి అభినందనీయమన్నారు. శేష జీవితం మంచి ఆయురారోగ్యాలతో సుఖ జీవితం గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ఐలు పవన్ కుమార్, రాముడు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ప్రార్థనలు

చర్యలు తీసుకోవాలంటూ తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి

గార్లదిన్నె తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

గార్లదిన్నె, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

కేశవాపురం గ్రామంలో అనుమతి లేకుండా ప్రార్థనలు నిర్వహిస్తున్నారంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై బుధవారం గార్లదిన్నె తహసీల్దార్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం సమర్పించారు.గ్రామంలోని సి.ఎస్.ఐ పాఠశాల ప్రాంగణంలో ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రార్థనలు, బైబిల్ బోధనలు జరుగుతున్నాయని ఆరోపించారు. పాఠశాల రద్దు అనంతరం అక్కడ ప్రార్థన కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సర్వే నంబర్ 170లోని భూమిలో అనుమతి లేకుండా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, కొందరు మత మార్పిడులకు ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని చెప్పారు.ఈ నేపథ్యంలో, అనుమతి లేని ప్రార్థనలు, చర్చిల నిర్మాణంపై అధికారులు వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గార్లదిన్నె మండల అధ్యక్షులు చాణిక్య,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు యస్వంత్ కుమార్, అజయ్ బాబు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు విష్ణువిజయ్, అనిల్, కేశవాపురం గ్రామ ప్రజలుపాల్గొన్నారు..

పేదప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

- నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంత్రి అంజినేయులు

విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న వైకాపా నాయకులు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

పేద ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం పేరుకపోయిన బకాయిలే కారణం అంటూ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంత్రి ఆంజనేయులు అన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం వారు ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ మార్చి 30న నియోజకవర్గం ఎస్సీల విస్తృతస్థాయి సమావేశం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం విజయవంతం చేసినందుకు వైకాపా నాయకులు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే శైలజానాథ్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కల్లూరూ ప్రసాద్ మాట్లడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ పేరుతో పి.పి.పి విధానాన్ని అమలుచేస్తూ ఇంతవరకు రాష్ట్రంలో ఒక్క ఆసుపత్రికూడ నిర్మించలేదన్నారు.ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు మాట్లడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో నలుమూలల పాదయాత్ర చేసి పేదప్రజల కష్టాలను తెలుసుకొని అనా రోగ్యంతో బాధపడుతూ ఎంతోమంది ప్రాణాలను కోల్పోయిన విషయం తెలుసుకొని ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టారు.కూటమి ప్రభుత్వం ఆర్యోశ్రీని నిలిపి వేయడం భాదాకరమన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు రవికుమార్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి,సాకే రామాంజనేయులు ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాసు, సూర్యనారాయణస్వామి,మల్లె పోగుల నగేష్ తదితిరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ దేశంలోనే గొప్ప సంక్షేమపథకం

- ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

ప్రజావేధిక సమావేశంలో మాట్లడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పథకం దేశంలోనే గొప్ప సంక్షేమపథకమని ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని సిద్దరాంపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు వారితోపాటు జిల్లా టిడిపి అధ్యక్షులు పూల నాగరాజు, ప్రదానకార్యదర్శి శ్రీధర్‌చౌదరి,ఎడిసిసి బ్యాంక్‌చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పింఛన్లును రూ,4 వేలనుండి 15 వేలవరకు పెంపుచేసి పేదలకు ఆర్థికంగా భరోసా ఇచ్చి ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుబు దేనన్నారు.గత వైసీపీ పాలనలో ఒక నెల పింఛన్ అనివార్య కారణాలతో తీసుకోకుంటే ఫించన్ల డబ్బులు ఎగరగొట్టిన ఘనత జగన్‌కు దక్కిందన్నారు.కూటమి ప్రభుత్వంలో ఒక నెల,రెండు నెలలు తీసుకోక పోయినా 3 నెలలు కలిపి ఫించన్‌డబ్బులను ఇచ్చి పేదలకు ఆర్థిక భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మినారాయణ,సింగిల్ విండో అధ్యక్షులు కేశన్న ఎంపీపీ సునీత,జిల్లా టిడిపి నాయకులు జిసి బాబు,శ్రీరామిరెడ్డి,కూటమి పార్టీ నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

నకిలీ ధృవపత్రాల సమర్పణపై చర్యలు

- 69 మంది షిఫ్ట్‌ఆపరేటర్లను తొలగించాలని ఏజెన్సీలకు నోటీసులు

- ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

శివశంకర్

ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని వివిధ సర్కిళ్ళలో వున్న సబ్‌స్టేషన్లలో పొరుగు సేవల ద్వారా షిఫ్ట్‌ఆ పరేటర్ పోస్టుల నియామకాలకై నకిలీ ధృవ పత్రాలను సమర్పించిన వ్యక్తులపై చర్యలు తీసుకున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ పరిధిలోని అనంతపురం, శ్రీ సత్య సాయి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, జిల్లాల్లోని సబ్‌స్టేషన్లలో పొరుగు సేవల ద్వారా షిఫ్ట్ ఆపరేటర్ల పోస్టుల నియామకాల కోసం కొందరు అభ్యర్థులు నకిలీ ధృవ పత్రాలతో ఆ పోస్టులను పొందారని ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ అంశంపై విచారణ నిర్వహించామని, తిరుపతి జిల్లా పరిధిలో ముగ్గురు, చిత్తూరు4, నెల్లూరు4, కడప38, కర్నూలు16, అన్నమయ్య1, అనంతపురం జిల్లాలో ముగ్గురు కలిపి మొత్తం 69 మంది ఐటీఐ విద్యను అభ్యసించకుండానే ఐటిఐ పూర్తి చేసినట్లు నకిలీ ధృవపత్రాలను సమర్పించి, వాటి ద్వారా ఆ పోస్టులలో నియామకమైనట్లు విచారణలో వెల్లడైందని వివరించారు. ఈ నేపథ్యంలో నకిలీ ధృవ పత్రాలను సమర్పించిన 69 మంది షిఫ్ట్ ఆపరేటర్లను ఆ పోస్టుల నుంచి తొలగించాల్సిందిగా సంబంధిత ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని ఆయా సర్కిళ్ళ సూపరింటెండింగ్ ఇంజనీర్లను ఆదేశించినట్లు తెలియజేశారు.

ఐ.ఆర్. 29 శాతం ప్రకటించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప ఈశ్వరయ్య

నిరాహార దీక్షలు చేపట్టిన దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర కేంద్రం పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్‌ల వద్ద రణభేరి 3.0ను ఉదయం 10 గంటలకు నిరాహార దీక్షలతో రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబెర్ రమణయ్య ప్రారంభించారు జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరప్ప అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధంగా రావలసిన వాటిని అడిగినప్పటికీ ప్రభుత్వం స్పందన లేకపోవడం ద్వారా రణభేరి కార్యక్రమాన్ని ఈరోజు ఇక్కడ జరుపుకుంటున్నాము. 12వ పి.ఆర్.సిని వెంటనే ప్రకటించి ఐ.ఆర్ 29 చెల్లించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ మాట్లాడుతూ హెల్త్ కార్డ్స్ సమస్యలు, మెడికల్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మూడుసార్లు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టగా మొదటి సారి ఒక డి.ఎ తోను రెండవసారి సంక్రాంతి సంబరాలు అని కొంతమందికి మాత్రమే డి.ఎ బకాయిలు చెల్లించడం జరిగింది . మరి ఇప్పుడు మూడో దశ ఉద్యమంతో తప్పక అయ్యార్ 29 ఇవ్వాలని పెండింగ్ బకాయిలు చెల్లించాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. సి.పి.ఎస్‌ను రద్దుచేసి అందరికీ ఆమోదయోగ్యమైన ఓ.పి.ఎస్‌ను అమలు చేయాలని మేము 57 వారికి ఓ.పి.ఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ మాధవ, ఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు చంద్రమోహన్, జేఏసీ కో చైర్మన్ శ్రీధర్, సిటీ జేఏసీ నాయకులు మనోహర్ రెడ్డి, కె.వి.పి.ఎస్ రాష్ట్రనాయకులు నల్లప్ప, సి.ఐ.టి.యు నాయకులు నాగేంద్ర కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు రంగయ్య, పెన్షనర్స్ సంగం నాయకులు లక్ష్మినారాయణ పొన్నూరప్ప పి.ఎస్ హెచ్ఎం నాయకులు మర్రి స్వామి రమణ ఎస్ఎఫ్ఐ నాయకులు పరమేష్, గిరిబాబు హాజరై నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించి సమస్యలు తీరేవరకు మీ వెంట మేమున్నామని పోరాటాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దానికోసం అన్ని జిల్లాలలోనూ తాలూకా కేంద్రాలలోనూ ఏ.పీ.జే.ఏ.సీ సంఘం నిర్మాణాన్ని చేపట్టింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు,కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేసి పి.ఆర్సి ఐఆర్ 29 శాతం ప్రకటించే వరకు పెండింగ్ బకాయిలు చెల్లించే వరకు మీ వెంటే నడుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటరామరెడ్డి, సహాధ్యక్షులు రామప్ప చౌదరి, సరళ కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శులు అర్జున్, ప్రమీల, రామాంజనేయులు, రాముడు, ఓబులేషు, సంజీవులు, శేఖర్, రాష్ట్ర కౌన్సిలర్లు గోవిందరాజులు, లింగమయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గంగాధర్, యూటీఎఫ్ సీనియర్ నాయకులు నాగేంద్ర, మహమ్మద్, జిల్లా మండల నాయకులు జాకీర్, శేషు, శ్రీనివాసులు, వెంకట్ నాయుడు, రాజ్ కుమార్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిన్న జలాలపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

శింగనమల ఏప్రిల్ 01 ప్రభాతవార్త



పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి యూత్ నాయకుడు సుధాకర్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచుల కాలం ముగియ లేదని, ఇప్పటినుంచి అసలైన కాలం మొదలవుతుంది

- గ్రామాలలో అందరూ కలిసికట్టుగా ఉండి వచ్చే ఎన్నికలలో ప్రతి గ్రామములోనూ వైఎస్ఆర్‌సీపీ జెండా ఎగరవేయాలి

- వైసీపీ అధికారంలోకి రాగానే ఇప్పటి సర్పంచులకు ఉన్నత స్థానం కల్పిస్తాం. - సర్పంచుల సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

సర్పంచులను సన్మానించిన దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త :

రాష్ట్రం,జిల్లా,నియోజవర్గంలోగాని సర్పంచుల కాలం నేటితో ముగియలేదని, ఇప్పటినుంచి అసలైన కాలం మొదలవుతుందని రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కళ్యాణ్ దుర్గం రోడ్డు లోని రజాక్ ఫంక్షన్ హాల్ లో సర్పంచుల పదవి విరమణ సన్మాన సభ కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆరు మండలాల లో గల సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు సర్పంచులకు అండగా ఉండి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందని, కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయం, ఆర్ బి కే, వెల్నెస్ సెంటర్, పాల కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామాలకు తలమానికంగా నిలపడం జరిగిందన్నారు అదేవిధంగా జగనన్న కాలనీలలో రూ. 1,80,000కే గృహ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టామని, ఆత్మకూరు, రూరల్, కనగానపల్లి,రామగిరి మండలాలకు త్రాగునీరు అందించడం కోసం రూ. 90 కోట్లతో పైపులైన్ల పనులు ప్రారంభించామని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చి 20 నెలలు అవుతున్న ఆ పైపులైన్ పనులు ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పరిటాల సునీత రైతుల సంక్షేమానికి కానీ, ప్రజల సంక్షేమానికి కానీ, గ్రామాల అభివృద్ధికి ఏమాత్రం తోడ్పడడం లేదని, ఆ మీ కేవలం ఇసుక దోపిడి, మట్టి దోపిడీ మాత్రమే చేస్తూ వేలకోట్లు సంపాదించు కోవడం జరుగుతుందన్నారు. సర్పంచుల కాలం నేటితో ముగియలేదని, ఇప్పటి నుంచి అసలైనకాలంమొదలవుతుందని, వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్సీపి అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి సర్పంచులకు ఉన్నత స్థానాలు కల్పించి వారిని గౌరవించడంజరుగుతుందన్నారు. వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో గ్రామాలలోని ప్రతి ఒక్క నాయకుడు కలసికట్టుగా పనిచేసి ప్రతి గ్రామంలోనూ వైఎస్ఆర్ సీపీ జెండాను ఎగురవేసే విధంగా పాటుపడాలన్నారు. వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్ సీపీ గెలుపును ఏ ఒక్కరూ ఆపలేరన్నారు. అనంతరం సర్పంచులను, వైస్ సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చంద్రకుమార్, ఎంపీపీ వరలక్ష్మి, వై స్ ఎంపీపీ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్లు పవన్ కుమార్, గోవింద్ రెడ్డి, సర్పంచులు బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి,కృష్ణయ్య, కట్టప్ప గారి కృష్ణారెడ్డి, సావిత్రి శ్రీనివాసులు, ఆంజనేయులు యాదవ్,గురు ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, లింగేశ్వరి, ప్రశాంత్ కుమార్, తేజస్విని చంద్రమోళి, మల్లెల పుష్పావతి, వై స్ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుమ్మేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న దేగల కృష్ణమూర్తి దంపతులు

శింగనమల ఏప్రిల్ 01 ప్రభాతవార్త

మండలపరిధిలోనిగుమ్మేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మేరకు ఆదేశాల మేరకు గ్రామసర్పంచ్ దేగల లలితమ్మ మరియురాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి మనసుతో ఒకటవ తారీకే ఉదయం 7 గంటలకే పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు . ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కేశవ. నవీన్. నాగార్జున. తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు. దేగల నారాయణస్వామి. గొంగటి ఓబులపతి. దేగల ఓబుళపతి. వద్దే రామాంజనేయులు. దేగల కిరణ్. మల్లికార్జున. లక్ష్మన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్

విద్యార్థులతో కలిసి ర్యాలీ చేస్తున్న దృశ్యం

శింగనమల ఏప్రిల్ 01 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యా శాఖ అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో బుధవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 2 శివప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు తయారుచేసిన ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు సంబంధించిన ఆడియోలను, గోడపత్రికలను, పాంప్లెట్స్ ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామములో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి సుమారు 9 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి , సి ఆర్ పి పుణ్యవతి ,విద్యా కమిటీ చైర్మన్ గంపన్న ,ఉపాధ్యాయులు సాంబశివుడు, పరుశురాముడు, గౌస్ పీరియన్, సుజాత, జానకి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

చెప్పడమే కాదు.. ఆచరించి చూపిన అసలైన మార్గదర్శి.. ధర్మవరపు మురళీ

రాప్తాడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ధర్మవరపు మురళీని సన్మానిస్తున్న దృశ్యం

పేదలను సంపన్నులుగా చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంగారు కుటుంబాలు మార్గదర్శకులు అనే నినాదంతో పీ4 కార్యక్రమాన్ని రూపొందించారని టిడిపి సీనియర్ నేత ధర్మవరపు మురలీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు స్థానిక రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశానుసారం మండలంలో తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాప్తాడు మండల తెదేపా ఇంచార్జి, చేతన్ కన్స్ట్రక్షన్ ఎండీ ధర్మవరపు మురళీ.

ధర్మవరపు మురళీ చేపట్టిన సేవా కార్యక్రమాలు : గత 3 సంవత్సరాలుగా 10వ తరగతి విద్యార్థుల కోసం పబ్లిక్ స్టడీ మెటీరియల్‌ను రాప్తాడు మండలంలో అందిస్తున్నారు. అలాగే రామగిరి మండలం నాసనకోట విద్యార్థులకు ప్రతి సంవత్సరం 60,000 సహాయం చేస్తున్నారు. గత 5 సంవత్సరాలుగా 6 మంది పేద విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తూ, ఒక్కో సంవత్సరం 1,80,000 ఖర్చు చేస్తున్నారు. ఎంతో మంది విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో 50 ఫీజు తగ్గింపు కల్పించడంలో సహాయం చేశారు. రాప్తాడు మండలంలోని అన్ని గ్రామాల్లో దాతల సహకారంతో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయించారు. పెసరకుంట గ్రామంలో 1,00,000 వ్యయంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చెర్లోపల్లి పంచాయతీలో లక్ష రూపాయలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రాప్తాడు మండలంలోని పేద ప్రజలు మరణించినప్పుడు, అంత్యక్రియల ఖర్చుల కోసం 10,000 సహాయం అందిస్తున్నారు. బుక్కచెర్ల నలమ్మ దేవాలయం కోసం స్థలం కొరకు 1,00,000 సహాయం చేశారు. బొమ్మేపర్తి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం కోసం లక్ష రూపాయలు సహాయం చేశారు. అదనంగా, పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న చంద్రబాబు

- టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

- పొగురూరులో ఉద్యోగులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

పామిడి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త

వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి మార్గదర్శకులు నిలుస్తున్నారని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కొనియాడారు. మండల పరిదిలోని పొగురూరులో సచివాలయ ఉద్యోగులతో కలిసి బుధవారం టిపిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం అభివృద్దిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. అనంతరం పెన్షన్ లబ్దిదారులతో కొద్దిసేపు ముచ్చటించిన గుమ్మనూరు ఈశ్వర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, క్లష్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, గుత్తి మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్, జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, మారుతీవరప్రసాద్‌రెడ్డి, కరూరు శివశంకర్, రామలింగారెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, దాసరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లూరులో సర్పంచు, వార్డు సభ్యులకు సన్మానం

- సేవలను కొనియాడిన గ్రామ ప్రజలు - అభివృద్ధికి కృషి చేసిన నాయకత్వం

సర్పంచు జయరాముడు, వార్డు సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

గార్లదిన్నె, ఏప్రిల్ 01,ప్రభాతవార్త

గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామంలో సర్పంచు జయరాముడు మరియు వార్డ్ సభ్యుల ఐదు సంవత్సరాల పదవీకాలం విజయవంతంగా పూర్తైన సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచు జయరాముడు తన పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను గ్రామ ప్రజలు స్మరించుకున్నారు. గ్రామంలో రహదారుల అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సౌకర్యాల మెరుగుదల, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక అంశాల్లో సర్పంచు మరియు వార్డ్ సభ్యులు కృషి చేశారని పలువురు ప్రసంగాల్లో తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గార్లదిన్నె ఎంపీడీవో ఎం. గోపాల్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని, ఇల్లూరు గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. పంచాయతీ కార్యదర్శి రామమోహన్ రెడ్డి కూడా మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి సమన్వయంతో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సుంకన్న, వన్నూరప్ప, తిరుమలేశు, శ్రీకాంత్ రెడ్డి, కణంపల్లి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజీవులుమృతి వైఎస్ఆర్సీపి తీరనిలోటు

శింగనమల ఏప్రిల్ 01 ప్రభాతవార్త

సంజీవులు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సాకే శైలజానాథ్

మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన వైఎస్ ఆర్సిపి విలేజ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యం. సంజీవులు మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్సిపి శింగనమల సమన్వయకర్త సాకే శైలజానాథ్ చిన్న మట్లగొందిగ్రామము లోని ఆయన నివాసానికి వెళ్లి సంజీవులు భౌతికయానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాకే శైలజనాథ్ మాట్లాడుతూ సంజీవులు మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్ .భాస్కర్ రెడ్డి .అప్పేచెర్ల అబ్దుల్. మాజీ సర్పంచ్ శంకరయ్య. రాజు. సురేష్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్రాలు పోయినవి

నేను గుర్రం రాజేశ్వరి, భర్త శ్రీనివాసులు, నివాసం: డోర్ నం. 6-96-1, కేశవనగర్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్. నా అసలు సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 2803/1994 (సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, ధర్మవరం) పోగొట్టుకున్నాను. ఈ పత్రం సర్వే నం. 447కు సంబంధించినది, స్థలం పరిమాణం 35 x 18½ అడుగులు, 6వ వార్డు, కేశవనగర్, ధర్మవరం. ఈ పత్రం కేశవనగర్, ధర్మవరం వద్ద జిరాక్స్ తీసుకుంటున్న సమయంలో పోయింది. ఎవరికైనా ఈ పత్రం దొరికితే పై చిరునామాకు లేదా సెల్ నెం.8074245811కు సంప్రదించగలరు.

04ATP13_04ATP13.qxd 01-04-2026 PM 10:41 Page 1

పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రైతులకు హక్కు పత్రాలు అందజేస్తున్న మంత్రులు అనగానే సత్యప్రసాద్, సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లు

పుట్టపర్తి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ బుధవారం పలు ప్రారంభోత్సవ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖంగా పుట్టపర్తిలోని రెవెన్యూ భవన్‌లో నూతనంగా నిర్మించిన ఎస్.ఆర్. శంకరన్ హాల్‌ను మంత్రి అనగానిసత్యప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈహాల్‌ను రెవెన్యూశాఖ ఉద్యోగుల వినియోగం కోసం అంకితం చేశారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకం అమలులో భాగంగా, ఎనుములపల్లిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్లు ఉచితం. 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,04,488 కుటుంబాలకు ఈపథకంద్వారా ప్రయోజనం చేకూర నుంది.గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న చేనేత రంగాన్ని ఆదుకోవడం, నేతన్నల ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవనోపాధిని మెరుగుపరచడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే పుట్టపర్తి పురపాలక పరిధిలోని యనుమలపల్లిలో ఖఎన్టీఆర్ భరోసాఖి పింఛన్ల ను లబ్ధిదారులు నాగలక్ష్మమ్మకు రూ. 4,000, ప్రసాద్ (చేనేత పింఛన్)కు రూ. 4,000, నాగరాజుకు మెడికల్ పింఛన్ కింద రూ. 15,000 నగదును మంత్రిచేతులమీదుగా అందజేశారు. అలాగేనల్లవాడ మండలం గోపిపల్లి గ్రామం సుమారు 80 భూములు చుక్కల భూములకు జిల్లా కలెక్టర్, జెసి లు, ప్రత్యేక చొరవ చూపించి 125 మంది రైతులకు సంభందించిన 169 యల్ పియంలు 305.68ఎకరముల భూమిని చుక్కల భూముల నుండి పట్టాభూములుగా మారుస్తూ చారిత్రాత్మక ఉత్తర్వులు జారీచేశారు. ఆ ఉత్తర్వులను జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చేతుల మీదుగా గోపేపల్లి గ్రామ రైతులకు ఎన్‌ఓసి కాపీలను జారీ చేశారు. ఇందుకుగాను గోపేపల్లి గ్రామరైతులు మంత్రులకు, కలెక్టర్, జెసి, తాసిల్దార్ సంబంధిత రెవెన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధిత కుటుంబాలకు చెందిన పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అండగా నిలిచింది. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోని 484 మంది పిల్లలకు 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 7నెలల ఆర్థికసాయంకింద మొత్తంరూ.1,35,52,000/లను వారిబ్యాంక్‌ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, ధర్మవరం ఆర్డీఓ సూర్యనారాయణరెడ్డి, కదిరిఆర్డీఓ వీవీఎస్ శర్మ, ఏపీ రెవెన్యు సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ హెచ్ ఎం మైనుద్దీన్, కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి, ఉపాధ్యక్షుడు చక్రపాణి ,శ్రీకాంత్, డి.ఆర్.డి.ఏ పిడి నరసయ్య ,డిపిఎం రామిరెడ్డి,సత్యనారాయణ , కమిషనర్ క్రాంతి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి సవిత

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 1 ప్రభాతవార్త.

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ఏరియాలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సవిత, ఆర్డీవో ఆనంద్ కుమార్ కు టిడిపి నాయకులు రామలింగ, రఘువీర చౌదరిలు పుష్పగుచ్ఛములు అందజేసి ఘనస్వాగతం పలికారు. మంత్రి సవిత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తూ మహిళలను,ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.శివ మెస్ కు వెళ్లి హోటల్లో కట్టెలతో పొగలేకుండా వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించి హోటల్ యజమాని శివ దంపతులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ,ఆర్డీవో ఆనంద్ కుమార్, తహసిల్దార్ స్వాతి, వివిధ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు, సోమందేపల్లి మండల కన్వీనర్ వెంకటేశులు,అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు,పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, టిడిపి నాయకులు రామలింగ, సాయిప్రసాద్, సుబ్రహ్మణ్యం, సోము, రఘువీర చౌదరి, మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ,బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ, రామాంజనేయులు, మమత,జనసేన శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

తంగేడుకుంట ప్రాంతంలో 3వ రిజర్వాయర్ ఏర్పాటుకు పరిశీలన చేయండి -ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తోపాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవితమ్మ, సత్య కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు,కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్,జాయింట్ కలెక్టర్ మంత్రి మోర్య భరద్వాజ్ ,ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాలశ్రీరామ్ ,డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెంవెంకటేష్ ఇరిగేషన్‌డైరెక్టర్ పత్తి చంద్ర శేఖర్ ఇతర డైరెక్టర్లులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజవర్గంలో 193 చెరువులను 2 రిజర్వాయర్లను హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక మేరకు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో పుట్టపర్తి మండలం గాజులపల్లి, నల్లమాడ మండలం నల్లగొండ రిజర్వాయర్లు ఏర్పాటు చేసేలా ఇరిగేషన్ అధికారులు అంచనాల వేశారన్నారు. వీటికి అదనంగా మూడవ రిజర్వాయర్ ఓడి చెరువు మండలం తంగేడుకుంట పంచాయతీలో మద్దకవారి పల్లిలో ఏర్పాటు చేసేలా ఇరిగేషన్ అధికారులు తగినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి ప్రత్యేకంగా కోరారు.వీటిపై ఇరిగేషన్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు ప్రతిపాదనలు సిద్ధంచేసేలా చర్యలు తీసుకోవాలని ఇన్ ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అదేవిధంగా బుక్కపట్నం చెరువు కింద ముంపుకు గురవుతున్న రైతులకు పరిహారంతో పాటు తమ భూములకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించాలని ఎమ్మెల్యే ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన

మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్..

లబ్ధిదారుల ఇంటి వద్ద పెన్షన్ల పంపిణీ చేస్తున్న కలెక్టర్

రాయదుర్గం ఏప్రిల్01 ప్రభాతవార్త

బుధవారం బొమ్మనహాల్ మండల కేంద్రంలో కలెక్టర్ విస్తృతగ పర్యటించారు ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు.అనంతరం లబ్ధిదారులతో పెన్షన్‌వల్ల ఉపయోగం ఉందా, ఒకటవ తేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకేవచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరాతీశారు. సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, అందులో భాగంగా ఈరోజు పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు...అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో, సిబ్బందితో మాట్లాడి వైద్య సేవలు, పనితీరుపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక హైస్కూలులో పదవ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. మండలంలోని కురువల్లి గ్రామంలోని 1, 2 అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్ వాడి కేంద్రం 2లో పిల్లల వయసుకు తగ్గ బరువు నమోదులో ఆన్లైన్లో తక్కువగా చేయగా, రికార్డులు సక్రమంగా నమోదు చేయడం లేదని సంబంధిత అంగన్వాడి వర్కర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తరువాత గ్రామ సచివాలయంలో రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలు, జాయింట్ ఎల్పియంల సమస్యలను రైతులు తెలుపగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు...ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునివేలు, ఎంపిడిఓ విజయభాస్కర్, సర్వేయర్ రవితేజ, సిహెచ్ఓ నాగమల్లేష్, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం బ్రిడ్జికి రూ.46కోట్లు మంజూరు

- పట్టుబట్టి సాధించిన ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం ఏప్రిల్,01 ప్రభాతవార్త

ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం పట్టణ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలిచే అనంతపురం రోడ్డులో అర్ధాంతరంగా నిలిచిపోయిన వంతెన నిర్మాణానికి మోక్షం లభించింది. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.46.24కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విజయం వెనుకముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీసులు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి సహకారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అలుపెరుగని పోరాటం దాగి ఉన్నాయి. సామాన్య ప్రజలకోసం ఢిల్లీ పెద్దలను సైతం ఒప్పించవచ్చని ఆయన ఈ నిధుల సాధన ద్వారా నిరూపించారు. బ్రిడ్జి నిర్మాణం ఆగిపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎన్నో ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా ఈ ప్రాజెక్టును విస్మరించలేదు. అనుకున్నది సాధించేవరకు అవిశ్రాంత పోరాటం చేస్తూ వచ్చారు. పట్టువదలని విక్రమార్కుడి కృషి ఫలించడం పట్ల పట్టణ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. తాను మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర రోడ్లు, భవనాల విభాగం పరిధిలో ఉన్న అనంతపురం రాయదుర్గం రహదారిని జాతీయ రహదారిగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏదైనా రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా గుర్తిస్తే, అప్పటి వరకు మిగిలిన పనులను వన్ టైమ్ ఇంప్రూవ్మెంట్స్ కింద పూర్తి చేయాలనే నిబంధన ఉంది. ఆ నిబంధన మేరకు (ఎన్ హెచ్ 544 డి డి బైపాస్) రాయదుర్గం పట్టణ పరిధిలో 96/191 కిలోమీటర్ వద్ద బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. దీనిపై పలు మార్లు ఎమ్మెల్యే కాలవ జాతీయ రహదారుల విభాగం ఉన్నతాధికారుల వద్ద ప్రస్తావించారు. గత రెండేళ్ల కాలంలో కేంద్ర రహదారుల శాఖాధికారులను ఒప్పించేందుకు ఢిల్లీ వరకు వెళ్లారు. బెంగళూరు, తుంకూరు కు వెళ్లి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి,సోమన్నతో పాటు ఉన్నతాధికారులకు విన్నవించారు. సంబంధిత ఉన్నతాధికారులకు నిరంతరం క్షేత్రస్థాయి నివేదికలు అందజేస్తూ ఒత్తిడి తెచ్చారు. సాంకేతిక కారణాలతో వారు కాలయాపన చేస్తూ వచ్చారు. ఆఖరకు గత అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. రాయదుర్గం పట్టణ ప్రజలకు అతి కీలకమైన ఈ సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలను చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి జనార్దన్ రెడ్డికి విన్నవించారు. అన్ని ప్రయత్నాలు ఫలించి ఈ వంతెన నిర్మాణానికి నిధులిస్తూ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాయదుర్గం ప్రజల చిరకాల కల నెరవేరబోతుంది. ఈ నిధుల మంజూరుతో పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు తీరడమే కాకుండా, రవాణా వ్యవస్థ మెరుగుపడి ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. బ్రిడ్జి నిర్మాణం కోసం కాలవ శ్రీనివాసులు సాగించిన ఈ నిరంతర కృషి రాయదుర్గం రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోతుంది. తన విన్నపాన్ని మన్నించి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, సహకరించిన మంత్రి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే కాలవ కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో టెండర్లు ఆహ్వానించి పనులు అప్పగించడం జరుగుతుందన్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించి ప్రజా రవాణాకు ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమిస్తామని కాలవ స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో బుధవారం మున్సిపాలిటీ ప్రత్యేకఅధికారి కేశవనాయుడు అధ్యక్షతనఅధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా ముందస్తుగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిసమస్యలు ఉన్నవార్డుల్లో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు. శానిటేషన్, వీధి దీపాల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కమిషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీ గ్రేడ్-2గా మారుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఈ హేమచంద్ర, మేనేజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, మున్సిపల్ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పదవీకాలం ముగిసిన సర్పంచులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థులు, పార్టీ అభ్యర్థులు వంద శాతం విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు పాల్గొన్నారు.

ఆర్డీటీ సేవా యజ్ఞానికి కూటమి ప్రభుత్వం చేయూత ఎప్పటికీ ఉంటుంది

- టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు
- ఆర్డీటీ ప్రధాన కార్యాలయంలో మాంచూ ఫెర్రర్‌తో ఆత్మీయ కలయిక
- రెన్యువల్ కోసం కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కి ఎప్పటికీ రుణపడి ఉంటాం.. పూల నాగరాజు

ఫెర్రర్‌ను సన్మానిస్తున్న టిడిపి నేత పూల నాగరాజు

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

ఆర్డీటీ సేవా యజ్ఞానికి కూటమి ప్రభుత్వం చేయూత ఎప్పటికీ ఉంటుందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టిసి జోనల్ చైర్మన్ పూల నాగరాజు స్పష్టం చేశారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిన నేపథ్యంలో పూల నాగరాజు ఆ సంస్థ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్‌ని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు, జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి శ్రీధర్‌చౌదరి ఆర్డిటి ప్రధానకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాంచు ఫెర్రర్‌ని పూల నాగరాజు సత్కరించారు. మీ సహకారం ఎప్పటికీ మరువలేమని మాంఛో ఫెర్రర్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్డీటీ కోసం తమ వంతుగా స్పందించారన్నారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ..ఆర్డీటీ అందించిన సేవా కార్యక్రమాలు జిల్లాలో కొన్ని లక్షల కుటుంబాలకు చేరాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పాఠశాలలు, ఆసుపత్రులు ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారన్నారు. ప్రతి ఏటా 6వేల మంది విద్యార్థులకు ఉచితంగా విద్యనందించి..ఉన్నత శిఖరాలకు చేర్చారన్నారు. అలాగే ఆసుపత్రుల ద్వారా ప్రతి ఏటా లక్షల మందికి సేవలందిస్తున్నారన్నారు. క్రీడా పరంగా అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియంలు నిర్మించి.. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీశారన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం నారా లోకేష్, ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ కోసం కృషి చేశారన్నారు. నారా లోకేష్ కృషిని ఎప్పటికి మరువలేమని పూల నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తవలిల సంఘం అధ్యక్షుడు షకీల్ షఫీ, టిడిపి రాష్ట్ర నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, మాజీ ఎంపిపి ప్రతాప్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి తాజుద్దీన్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్రంలో పెన్షన్ల పండుగ

- అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద పింఛన్ల పంపిణీ - ర్యాలీలు చేసి రంగయ్య జోకర్ అయ్యాడని విమర్శ - ఐదేళ్ల బీటీపీ కాలువలో గంప మట్టి కూడా తీయలేకపోయారని వ్యాఖ్య - సాగునీరు అందితే రైతులు బంగారు పంటలు పండిస్తారన్న ఎమ్మెల్యే

ఎన్టీఆర్ విగ్రహం చెంత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ప్రజలే దేవుళ్ల సమాజమేదేవాలయం" అనే స్ఫూర్తితో తెలుగుదేశంపార్టీని స్థాపించిన నందమూరితారక రామారావు తెలుగుప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడారని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎవరి పైన ఆధారపడకుండా పింఛన్లుఅందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఆయనస్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పెన్షన్ల పండుగ జరుగుతోందన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కుందుర్పి మండలం తూముకుంట గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాలలువేసి నివాళులర్పించి, అదే ప్రాంగణంలో పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో బడుగుబలహీనవర్గాల అభ్యున్నతికి సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కోసం ప్రజాప్రతి నిధులు కలిసి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధించామని తెలిపారు. ధర్నాలు, పాదయాత్రలు చేసిన కారణంగా కాదని, మాజీ ఎంపీ తలారి రంగయ్య అంతా నేనే చేసానంటూ ర్యాలీలు చేసి ప్రజల్లో హాస్యాస్పదంగా మారారని విమర్శించారు. గత ప్రభుత్వం ఐదేళ్ళ అభివృద్ధి, సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిందన్నారు. కళ్యాణ దుర్గంలో అభివృద్ధి చేయకుండా తాగునీటి సమస్యలు కూడా పరిష్క రించలేకపోయారని ఆరోపించారు. ప్రస్తుతం వేసవి కాలంలో ఎక్కడా తాగునీటి ఇబ్బంది లేకుండా అవసరమైన చోట బోర్లు వేయిస్తు న్నామని తెలిపారు. తూము కుంట, కృష్ణాపురం గ్రామాల ఎస్సీ కాలనీల్లో తాగునీటి సమస్యలను వారంలోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కృష్ణాపురంలో భగీరథ విగ్రహానికి పైకప్పు నిర్మాణం కోసం రూ.50 వేల స్వంత నిధులు అందజే శారు. ప్రాథమిక పాఠశాలకు తరగతి గది మంజూరు చేయడంతో పాటు చిన్నా రులకు క్రికెట్ కిట్, స్కిప్పింగ్ పరికరాలు అందజేస్తామని తెలిపారు. గ్రా మ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు మండల కన్వీనర్ ధనుంజయ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగలా సీతారాముల కళ్యాణం

స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

పట్టు వస్త్రాలు. ముత్యాల తలంబ్రాలు స్వామివా రికి తీసుకువస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , తాళిబొట్టును చూపుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల ఏప్రిల్ 01 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆత్మ రామ దేవాలయం నందు మంగళవారం రాత్రి సీతారాముల కళ్యాణం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బండారు లీలావతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కన్నులపండుగల నిర్వహించారు. స్వామి వారికి ఎమ్మెల్యే బండారుశ్రావణి శ్రీ.వారికుటుంబసభ్యులు ముత్యాలతలంబ్రాలు. పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదపండితులు స్వామివారినిసీతమ్మను ప్రత్యేక అలంకరణచేసి ఎదురెదురుగా కూర్చోబెట్టి కళ్యాణ వేడుక జరిపించారు. సీతారాముల కళ్యాణం తిలకించడానికి మండల పరిధిలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ప్రసాదం. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండల కన్వీనర్ గోరంట్ల మారుతీ నాయుడు. మాజీ మండల కన్వీనర్ చిదంబరదొర . మాసూలు చంద్రమోహన్. జి సి బాబు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం ఆదినారాయణ. ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ. సి వెంకటేశు. ఆ పార్టీ నాయకులుకార్యకర్తలుపెద్దఎత్తున హాజరయ్యారు.

ఎస్పీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా కదిరి అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ, ఎమ్మెల్యే

నూతన భవనంలో బాధ్యతలు చేపట్టిన సిఐ నిరంజన్‌రెడ్డి

కదిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కదిరి అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌లో సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా బుధవారం ప్రారంభించారు. సిఎస్ఆర్, పోలీసు వెల్ఫేర్ ఫండ్, ఎమ్మెల్యే సహకారం, దాతల విరాళాలతో రూ.25 లక్షలు వెచ్చించి, స్టేషన్‌ను అత్యాధునిక సదుపాయాలతో పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. గతంలో చాలి చాలని గదుల్లో విధులు నిర్వహించిన స్టేషన్ ప్రస్తుతం విశాలంగా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలకు అనుకూలంగా రూపుదిద్దడం సంతోషకరమన్నారు. అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 19 పంచాయితీలు, 75 గ్రామాలు ఉండటంతో ప్రజలు నిత్యం వివిధ అవసరాల కోసం ఇక్కడికి వస్తుంటారని, వారికి ఎటువంటి అవసౌకర్యాలు కలగకుండా అన్ని సదుపాయాలతో పోలీస్‌స్టేషన్‌ను పున:నిర్మించామన్నారు. ప్రజలకు పోలీసులు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. నూతన పోలీస్‌స్టేషన్‌ను పున:నిర్మాణానికి కృషి చేసిన స్థానిక డిఎస్పీ శివనారాయణ స్వామి, సిఐ నిరంజన్‌రెడ్డి, పూర్తిస్థాయిలో సహకరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తో పాటు ఎస్పీఅభినందించారు. ఎమ్మెల్యేకందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాఎస్పీగా సతీష్‌కుమార్ బాధ్యతలుచేపట్టిన అనంతరం పోలీసుశాఖలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని, సిబ్బంది నూతన ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. పోలీసులకు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని, ఆ దిశగా పోలీస్‌శాఖలో మంచి మార్పులు తీసుకొస్తున్న నాయకత్వం ఎస్పీదే అని ప్రశంసించారు. కదిరి పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్పీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అప్‌గ్రేడ్ స్టేషన్ నిర్మాణానికి దగ్గరుండి పూర్తి స్థాయిలో కృషి చేసిన డిఎస్పీ శివనారాయణ స్వామి, సిఐ నిరంజన్‌రెడ్డితోపాటు పోలీసు సిబ్బందిని దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, సిఐలు నారాయణరెడ్డి, నాగేంద్ర, కదిరి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.